VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ Regd No H/VJ 47

విశాలాంధ్ర

706926

సంపుటి 27 సంచిక 225 | విజయవాడ 21—12—1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్ల ద్వారా	పోస్టు ద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

చదవండి చందాదారులుగా చేరండి !!

హయాత్

(భారత కమ్యూనిస్టుపార్టీ ఉర్దూ వార పత్రిక)

సంవత్సరచందా రు 20/-; విడిప్రతి 40 పైసలు.

మేనేజరు హయాత్ ఢిల్లీ,

15 కోట్లారోడ్ న్యూఢిల్లీ 110002



శ్రీ ఎన్. టి రామారావు శ్రీ అక్కినేని నాగేశ్వరరావులు తుపాను బాధితుల సహాయనిధికి 14 వ తేదీనుండి రోజుకొక పట్టణం చొప్పున పర్యటిస్తూ పగలు భిక్షాయాత్ర, రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలద్వారా విరాళాలు సేకరిస్తున్నారు. హైదరాబాద్‌లో భిక్షాయాత్ర దృశ్యాన్ని చిత్రంలో చూడవచ్చు

కాంగ్రెస్‌పై ఆధిపత్యానికి శ్రీమతి గాంధీ వర్గీయులు చేసిన ప్రయత్నం విఫలం

పోటీ సమావేశంలోకూడా ప్రోత్సాహం లభించని స్థితి: ఎ.ఐ.సి.సి. సమావేశం ఏర్పాటుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

తమదే అసలైన కాంగ్రెస్ అని ప్రకటించుకొనడానికి శ్రీమతి ఇందిరాగాంధి ముఠా చేసిన ప్రయత్నం నేడు ఘోరంగా విఫలమైంది.

నేడు శ్రీ ఎ. ఆర్. అంతులే ఇంటిలో ఇందిరా వర్గం జరిపిన కాంగ్రెస్ నాయకుల సమావేశం ఎన్నుకున్నది సి. సి. సి. అధ్యక్షులు, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులు, పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరు కాలేదు.

శ్రీమతి గాంధీకోసం పార్టీని చీల్చడానికి ఎక్కువమంది రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులు సిద్ధంగాలేరని మీందరూ నేడు పై పదస్సుపై జోతయ కావడం సూచిస్తోందని రాజకీయ పరిశీలకుల భావన.

శ్రీమతి గాంధీ ముఠా సదస్సుకు హాజరైన కొద్దిమందికూడా పార్టీలో సంక్షోభం సృష్టించడానికి అసెంబ్లీ ఎన్నికలు జరుగనందుగా పార్టీని చీల్చారన్న అపవాదు తెచ్చుకొనడానికి సిద్ధంగాలేరని శ్రీమతిగాంధీ వర్గంలోనివ్రముఖులొకరు నేటిరాత్రిచెప్పారు.

ఇందిర సూచన

దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి ఎ. ఐ. సి. సి సమావేశాన్ని ఏర్పాటుచేస్తే మంచిదని శ్రీమతిఇందిరాగాంధి నేటిరాత్రి ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎవరికీ వ్యతిరేకంగా ఉద్దేశించింది కాదు. ఇది సంక్షుణకాదు. ఇది కార్యావరణ కార్యక్రమాన్ని రూపొందించుటనేందుకు ఉద్దేశించింది అని ఆమె అన్నారు.

తన పద్దతుదార్ల సమావేశంలో ప్రసంగించిన అనంతరం ఆ మె పత్రికలవారితో మాట్లాడుతూ "తాను పార్టీని చీల్చాలని కోరుకోవడం లేదని" పునరుద్ఘాటించాడు. నేనెప్పుడూ చీలిక గురించి మాట్లాడలేదు. నా మద్దతుదార్లకు కూడా అలా సలహా యివ్వలేదు. ఇంతకుముందు జరిగిన సమావేశంలో "దేనిగురించి ఆలోచించండి మనకు దేనికన్నా భారత్ ముఖ్యం" అని నా మద్దతుదార్లకు చెప్పాను అని శ్రీమతి గాంధీ అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గానికిచ్చిన రాజీనామాను ఉపసంహరించుకుంటారా అని ప్రశ్నించగా "నేనెందుకు ఉపసంహరించుకోవాలి? అలా చేయడానికి కొంత కారణం వుండాలి అని ఆమె అన్నారు. అయితే కార్యవర్గంలోవుండి మరింత సమర్థవంతమైన పాత్రను నిర్వహించగలనని నేనుభావిస్తే రాజీనామాను ఉపసంహరించుకొంటాను' అని శ్రీమతి గాంధీ చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానంద రెడ్డిని కలుసుకొంటారా? అని ప్రశ్నించగా "ఎవరిని కలుసుకొనడానికైనా నేను వెనుకాడబోను" అని ఆమె అన్నారు.

రేపు జరుగనున్న పార్లమెంటరీ బోర్డు సమావేశానికి హాజరవుతారా? అని ప్రశ్నించగా ఆ విషయమై తానింకా నిర్ణయించుకోలేదని చెప్పారు.

పార్లమెంటరీ బోర్డు సమావేశం వాయిదా

కాంగ్రెస్ పార్టీకి శ్రీమతి ఇందిరాగాంధీ రాజీనామా వల్ల ఏర్పడ్డ పరిస్థితిని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్న ఒక మంత్రిని మంత్రివర్గం నుండి తొలగించాలని పార్టీ అధ్యక్షుడు యిచ్చిన ఆదేశాన్ని కర్నాటక ముఖ్యమంత్రి పాటించక పోవడంతో ఏర్పడిన పరిస్థితిని చర్చించేందుకు నేడు జరగాల్సిన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశం రేపటికి వాయిదా పడింది.

పార్టీ అధ్యక్షుని ఆదేశాన్ని తిరస్కరించినందుకు శ్రీ దేవరాజ్ అర్స్‌పై ఎలాంటి క్రమశిక్షణా చర్య తీసుకోవాలో పార్లమెంటరీ బోర్డునిర్ణయిస్తుందని భావిస్తున్నారు.

శ్రీ వి. వి. నాయక్, శ్రీ మీర్ ఖాసిం తదితర నాయకులు కొత్తగా ఐక్యతా ప్రయత్నాలు చేసేందుకు వీలుగా పార్లమెంటరీ బోర్డు సమావేశం రేపటికి వాయిదా వేయబడినట్లు తెలియవచ్చింది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ సీనియర్‌పార్టీ నాయకులతో అనేక దఫాలు చర్చలు జరిపారు.

శ్రీ రెడ్డితో చర్చలు జరిపిన తరువాత లోక్‌సభలోని కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు

(మిగతా 4 వ పేజీలో)

రాజ్యసభ సమావేశం ఒకరోజు పొడిగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 20

రాజ్యసభ ప్రస్తుత సమావేశాన్ని ఒక రోజు పొడిగించారు.

డిప్యూటీ ఛైర్మన్ శ్రీరాంనివాస్‌మీర్దా పై విషయాన్ని ప్రకటిస్తూ, సభ ఈ నెల 24 న కూడా సమావేశ మవుతుందని తెలిపారు.

23 వ తేదీన 44 వ రాజ్యాంగ సవరణ బిల్లును చేపట్టడం జరుగుతుం దన్నారు.

పునర్ నిర్మాణం సందర్భంగా బయటపడ్డ శవాలు

విజయవాడ, డిసెంబరు 20

దివితాలూకా మందపాకల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాసులు నాయుడు, జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె అచ్యుత రామయ్యల నాయకత్వాన యువ కమ్యూనిస్టు దళం పునర్ నిర్మాణ కార్యక్రమం సాగిస్తుండగా ఈ నెల 18 న 12 శవాలు బయటపడ్డాయి. వానిని ఖననం చేయడం జరిగింది. గ్రామంలో పునర్ నిర్మాణ కార్యక్రమం, పారిశుద్ధ్య కార్యక్రమం చురుకుగా సాగుతున్నది

సంజయ్‌గాంధీ మెప్పుకు ఆతృతతో అధికారుల దుర్మార్గాలు: షా కమిషన్‌ముందు శ్రీ బి.డి. జోషీ వాజ్మూలం

న్యూఢిల్లీ, డిసెంబరు 20

"తాను ఇతరుల కన్నా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించగలనని" శ్రీ సంజయ్ గాంధీ ముందు నిరూపించుకునేందుకు ప్రతి అధికారీ ఆతృత చెందారని, ఢిల్లీ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు శ్రీ బి. డి. జోషీ నేడు షా కమిషన్‌కు చెప్పాడు.

తుర్కుమన్‌గేటు హింస జరగడంతోనే షా కమిషన్‌ముందు వాజ్మూలంయిస్తూ తాను ఏ వస్తువులు సర్వే జరిపింది తెలిపాడు. ఇంకా కర్ఫ్యూ వుండగానే కాలనీలపై సర్వే జరిపింది తానేనని శ్రీ జోషీ చెప్పాడు. తాను ఆ సర్వేను భారత కమ్యూనిస్టు పార్టీకి పంపానని, పార్టీదానిని రాష్ట్రపతికి, ప్రధానికి పంపిందని తెలిపాడు.

సర్వే నివేదికను తాను పాక్షికంగా అంగీకరించినని శ్రీ షా చెప్పాడు. మీకు వ్యక్తిగతంగా తెలిసినమేరకు చెప్పండి అని అన్నాడు.

కర్ఫ్యూ పడలించిన కొన్ని గంటల్లోతాను ఆ ప్రాంతానికి వెళ్ళగా, ఇంకా అనేకమంది గాయాలతో వైద్య చికిత్స ఏమీ లేకుండా కనిపించారని శ్రీ జోషీ చెప్పాడు.

ఆ ప్రాంతంలో మధ్యలోవున్న మసీదును డి. డి. ఎ. అధికారులు కూలగొట్టారని, అది ప్రైవేట్ ఆస్తి అని తెలిపాడు. శ్రీ షేక్ అబ్దుల్లా ఆ ప్రాంతాన్నిసందర్శించేనిమిత్తం రావడానికి రెండు రోజుల ముందు పోలీసులు, ఇతరులు దాని పునర్నిర్మాణానికి తొందర పడడం తాను చూశానని చెప్పారు.

ఆ ప్రాంతంలోని ఒక ఫ్యాక్టరీలోని 60 మంది కార్మికులు లోపలే వుండి తలుపులు వేసుకున్నారని, పోలీసులు తలుపులు బద్దలు కొట్టి అందర్నీ బైటకు నడిపించారని శ్రీ జోషీ చెప్పాడు.

పోలీసు అధికారులు, మేజిస్ట్రేట్‌లు తమంతట తాముగా రివాల్వర్‌లతో కాల్పులు జరిపారని తాను భావిస్తున్నానని చెప్పాడు. ఇంటిపై ఎక్కివున్న ఒక పత్రికాజర్నలిస్టు ఒక మేజిస్ట్రేట్ రివాల్వర్‌తో కాల్పి చంపడం తను తెలుసుకున్నాడు.

ఢిల్లీ ఘటనలకు ఇందిర తోడ్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

అత్యవసర పరిస్థితి కాలంలో తుర్కుమన్ గేటువద్ద పైనాపరిటీ వర్గాలపై అధికారులు జరిపిన అత్యాచారాలను నిరసన తెలిపినందుకు గాను తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవలసిందిగా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బారువాను శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారని షా కమిషన్ ముందు నేడు శ్రీమతి సుభద్రాజోషి చెప్పారు.

న్యాయం కొరకు ఎవరిని అర్థించాలో తెలియని పరిస్థితి అనాడు ఢిల్లీలో వుందనీ, లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా యివ్వడానికి తనను అనుమతించాల్సిందిగా దిక్కుతోచని స్థితిలో శ్రీ బారువాను కోరానని అన్నారు.

ఢిల్లీని అందవంతంతో తీర్చిదిద్దేందుకు జరిగిన పనిని శ్రీమతి గాంధీ ఒక ఎ ఐ సి సి సమావేశంలో బలవరచడమేకాకుండా మెచ్చుకొన్నారనీ, అందువల్ల ఆమెపో యిటువంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరపడంవల్ల ప్రయోజనం లేదని తేలిపోయిందని శ్రీమతి జోషి అన్నారు.

"నేనేం చేయాలి. అయన (సంజయ్ గాంధీ) నన్నుకూడా మరోన్నారిలని దూషిస్తున్నాడు' అని శ్రీ పద్మదేవ్ అలీ అహ్మద్ తనకు ఒకసారి చెప్పారని శ్రీమతి జోషి వెల్లడించారు.

మీసా రద్దుకు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 20

మీసా రద్దుకు కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించినట్టుతెలియవచ్చింది.

దీని స్థానంలో తగిన రక్షణలతో ఏ. డి. నిబంధన ఒకటి వుంటుంది. ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఈ మేరకు హోం మంత్రి ఒక బిల్లును ప్రవేశపెడతారని తెలియవచ్చింది.

44 వ రాజ్యాంగ సవరణ బిల్లుకు ఒకేఒక సభ్యుని వ్యతిరేకతతో లోక్‌సభ ఆమోదం

వచ్చేసమావేశంలో మరోరెండు సవరణబిల్లులు ప్రతిపాదించనున్నట్టున్యాయశాఖమంత్రివెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

అధికారయుతంగా 43 వ సవరణగా పార్చబడిన 44 వ రాజ్యాంగ సవరణబిల్లును నేడు లోక్‌సభ ఒకే ఒక సభ్యుడు వ్యతిరేకించగా ఆమోదించింది.

బిల్లులోని 10 వ కాలుకు అనుకూలంగా 318 ఓట్లు, వ్యతిరేకంగా ఒక ఓటువచ్చింది.

నిన్న బిల్లు రెండవ పఠనంపై జరిగిన ఓటింగు సందర్భంగా ఎలక్ట్రానిక్ రికార్డింగ్ యంత్రంసరిగా పనిచేయనందున ఏర్పడిన చిక్కును నేడుకూడా నివారించడానికి, అధికారులు స్వయంగా ఓట్లనులెక్కించి తెలిపిన ఫలితాలను స్పీకర్ శ్రీ కె. ఎస్. హెగ్డే హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ఈ బిల్లును యిప్పుడు ప్రతిపక్ష కాంగ్రెస్ సెక్రటరీగా వున్న రాజ్యసభ అమోదించిన పదమ పుంతి లోక్‌సభలో ఈ బిల్లును కాంగ్రెస్ పద్దతు, అర మరికలతో లేకుండా లభించి నందున, రాజ్యసభలో దీనికి ఆమోదం లభించడంలో ఎటువంటి చిక్కులు ఏర్పడబోవు.

ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించిన తరువాత రాష్ట్రంగానీ, కేంద్రంగానీ చేసిన ఏ శాసనం చెల్లుబడినైనా హైకోర్టులు, సుప్రీంకోర్టు పరిశీలించే అధికారం పునరుద్ధరింప బడుతుంది. అసమ్మతిని ప్రకటించే రాజకీయ పార్టీల చర్యలను జాతి వ్యతిరేక కార్యకలాపాలుగా నిర్ణయించే సంపూర్ణ అధికారం పార్లమెంటుకు లేకుండా పోతుంది.

42వ రాజ్యాంగ చట్టంలోని దుష్ట క్లాజులు రద్దుచేయడంపట్ల ప్రతిపక్ష కాంగ్రెస్‌తో జనతా ప్రభుత్వం వాదించిన విరాభిప్రాయాన్ని న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతి భూషణ్

(మిగతా 4 వ పేజీలో)

విశాఖ జిల్లాలో పంటల నష్టాలపై తక్కువ అంచనా

శ్రీ భాట్టం విచారం

విశాఖపట్నం, డిసెంబరు 20

తుపాను, వరదలవల్ల విశాఖపట్నంజిల్లాకు సంభవించిన నష్టాలను తక్కువ అంచనా వేయడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తుండటం దురదృష్టకరమని యువజన సర్వీసుల మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి యిక్కడి పత్రికా గోష్ఠిలో తెలిపారు.

తుపాను నిర్లక్ష్యం చేస్తున్నట్టు యిక్కడ ప్రజలు భావిస్తున్నారని ఆయనపేర్కొన్నారు.

ఈ జిల్లాలో ఎంటలకు రు. 80 కోట్లు నష్టం సంభవించిందని, అయితే అధికార వర్గాలు రు. 12 కోట్లు మాత్రమే నష్టం చూపుతున్నాయని, ఈ జిల్లాలో రు. 10 కోట్లు నష్టం సంభవించిందని రాష్ట్ర ప్రభుత్వం యిటీవల పర్యటించిన కేంద్ర బృందానికి తెలిపిందని ఆయన తెలిపారు.

ఈ జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాలకు యింతవరకు ఎందుకు ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేయలేదో తనకు అర్థం గావడం లేదని ఆయన అన్నారు.

వరద నిరోధక గట్లను నిర్మించడానికి, కమ్యూనికేషన్ సౌకర్యాలు పునరుద్ధరణకు రు. 150 లక్షలరూపాలు మరో రు. 4 కోట్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు.

దెబ్బతిన్న ప్రాంతాలలో 100 కమ్యూనిటీ హాళ్ళను, బలహీనవర్గాల, హరిజనుల పునరావాసానికి 2 వేల ఇళ్ళు నిర్మించాలన్నారు.

తుపాను బాధితులకు రు. 500 సబ్సిడీగాను, అంతేమొత్తాన్ని రుణంగాను ప్రభుత్వం వెంటనే యివ్వాలని ఆయన కోరారు.

అనుమతి లేకుండానే పార్లమెంటు కార్యకలాపాల వార్తల సెన్సార్

అత్యవసర పరిస్థితి కాలంలో శ్రీ రఘురామయ్యపై రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

రాజ్యసభ అధ్యక్షుడు లేదా లోక్‌సభ స్పీకర్ అనుమతి పొందకుండానే అత్యవసర పరిస్థితి కాలంలో పార్లమెంటు హౌస్‌లోని ఒక గదిని సెన్సార్ అధికారులు తమ కార్యకలాపాలకు వినియోగించారని, అక్కడి నుండి పార్లమెంటు కార్యకలాపాల వార్తలను సెన్సార్ చేశారని, ఇది సభా నిబంధనను స్పష్టంగా ఉల్లంఘించడమేనని నేను రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

ప్రెస్ ప్రవాసారనాల టర్వినియోగంపై సమర్పించిన శ్వేతపత్రంలోని ఒక పేరాను సభా దృష్టికి తీసుకు వచ్చారు శ్రీ భూపేష్ తెచ్చారు. దీనిపై తీసుకోవాల్సిన చర్యను సూచించేందుకు ఈ విషయాన్ని సభా హక్కుల కమిటీకి నివేదించాలని ఆయన అన్నారు.

సెన్సార్‌కార్యకలాపాలపై లోక్‌సభస్పీకర్ లేదా రాజ్యసభ అధ్యక్షుని అనుమతి పొందాలని అప్పటి సమాచారశాఖ మంత్రి శ్రీ విద్యా చరణ్ శుక్లా పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రఘురామయ్యను కోరారని అయితే అటువంటి అనుమతి పొందినట్లు కనిపించడంలేదని శ్రీ భూపేష్ అన్నారు.

"ఇది చాలా తీవ్ర విషయం, అని సభలో

(మిగతా 4 వ పేజీలో)

ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి భారత్-బంగ్లాదేశ్‌ల కృషి

—సంయుక్త ప్రకటన వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 20

"భారత-బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలను మరింత సంతోషకరమైనవిగా, అభివృద్ధి చేసుకోవాలన్నదే రెండు దేశాల ఉమ్మడి వాంఛ" అని భారత-బంగ్లా సంయుక్త ప్రకటన తెలిపింది.

బంగ్లా అధ్యక్షుడు జనరల్ జియావుర్ రహమాన్ రెండు రోజుల భారత పర్యటన ముగింపు సందర్భంగా నేడిక్కడ సంయుక్త ప్రకటనను విడుదల చేశారు.

రెండు దేశాల మధ్య గత నెలలో కుదిరిన పర పక్కా ఒప్పందానికి "చారిత్రాత్మక ప్రాధాన్యత" వుందని సంయుక్త ప్రకటన పేర్కొంది.

ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య విస్తృత సహకారానికి ముఖ్యంగా యీ ప్రాంతంలో సదిజలాలను పూర్తిగా వినియోగించుకోవడానికి మార్గం సుగమం చేసిందని ఇరు పక్షాలు గుర్తించినట్లు సంయుక్త ప్రకటన తెలిపింది.

ప్రధాని మొరార్జీ, జనరల్ జియావుర్

(మిగతా 4 వ పేజీలో

క్రికెట్ టెస్ట్ 330 పరుగులకు భారత్ డిక్లేర్

ఆస్ట్రేలియా చే 25/1 పరుగులు

న్యూఢిల్లీ, డిసెంబరు 20

సునీల్‌గవాస్కర్, మొహిందర్ అమర్‌నాథ్‌లు సెంచరీలు చేసినప్పటికీ మిగిలిన బ్యాట్స్‌మన్‌లందరూ ఘోరంగా విఫలం కావడంతో బ్యాక్ జరుగుతున్న భారత-ఆస్ట్రేలియా రెండవ క్రికెట్ టెస్టులో భారత్ పరిస్థితి సంక్లిష్టమైనది.

ఒక వికెట్ నష్టానికి 240 పరుగులు చేసిన భారతజట్టు కేవలం 90 పరుగులకే మిగిలిన ఎనిమిది వికెట్లు కోల్పోయింది. దాదాపు 9 వికెట్ల నష్టానికి 330 పరుగులు అంటగా తమ రెండవ ఇన్నింగ్స్‌ను భారత్

(మిగతా 4 వ పేజీలో

శ్రీమతి గాంధీకి షా కమిషన్ సమన్

న్యూఢిల్లీ, డిసెంబరు 20 అందదేనింది. కమిషన్ ప్రస్తుతం జరుపు వచ్చే జనవరి 9, 10, 11 తేదీలలో తన తన్న విచారణ పరంపర ఈ వారాంతానికి ముందు పూర్తిచేయాలని భావిస్తోంది. తిరిగి జనవరి 9 న విచారణ ఇందిరాగాంధీకి షా కమిషన్ నేడు సమన్ ప్రారంభిస్తుంది.

ముఖ్యమంత్రి సహాయనిధి

ప్రకృతి మూడోకన్ను తెరిస్తే,

మా నవుడు నిస్సహాయుడే నా!

ఉదారంగా విరాళాలు పంపండి

బీహార్ రిలీఫ్ సెంటర్ రు. 10,000 లు

విజయవాడ, డిసెంబరు 20

బీహారు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి, బీహారు ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, కిసాన్ సభ, ఖేత్ మజ్దూర్ యూనియన్, మహిళా యువజన విద్యార్థి సమాఖ్యలు సంయుక్తంగా ఏర్పాటు చేసుకున్న "బీహార్ రిలీఫ్ సెంటర్" పాట్నా నుండి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తుపాను బాధితుల సహాయ నిధికి రు. 10,000/- లు డ్రాఫ్టు ద్వారా పంపుతూ, త్వరలో బట్టలు, మందులు కూడా పంపుతున్నట్లుగా రిలీఫ్ సెంటరు కార్యదర్శి డాక్టరు హెచ్. ఎ. నారాయన్ తెలియ చేసినారు.

రాజమండ్రి జట్ల లేబరు యూనియన్ రు. 5016/- లు

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ తుపాను బాధితుల సహాయ నిధికి విరాళంగా యివ్వటమేగాక, దివి తాలూకాలో పునరావాస కార్యక్రమాలలో పాల్గొనేందుకు 41 మందిని పంపించటంద్వారా అచర్య కృషి చేసినందుకు అభినందనీయులు

మీ పంతు విరాళం యిచ్చారా? "విశాలాంధ్ర" ద్వారా కమ్యూనిస్టుపార్టీ తుపాను బాధితుల సహాయనిధి సేకరణకై చేస్తున్న కృషిలో భాగస్వాములు కండి!!

సర్వస్వం కోల్పోయిన దివిసీమ సోదరుల పునరావాసానికి తోడ్పడటం మనందరి కర్తవ్యం!

విశాలాంధ్ర

1977 డిసెంబరు 21 బుధవారం

రైలుప్రమాదాలు : నివారణ చర్యలు

రైలు ప్రమాదాలకు సంబంధించిన మొత్తం సమస్యను కూలంకషంగా అధ్యయనంచేసి ఆరుమాసాలలోగా నివేదికను రూపొందించడానికి వీలుగా సుప్రీమ్‌కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ యస్ యం. సిక్రీ అధ్యక్షతన ఏడుగురు సభ్యులుగల ఉన్నతాధికార కమిటిని ఏర్పాటు చేస్తున్నటు రైల్వే మంత్రి శ్రీ మధుదండావతే రాజ్యసభలో ప్రకటించారు తరచుగా రైలుప్రమాదాలు జరగడం అధిక సంఖ్యలో మరణాలు సంభవించడం లాంటి ఘటనల పూర్వరంగంలో యీ కమిటిని నియమించారు శ్రీ దండావతే లోక్‌సభకు అందజేసిన అధికార సమాచారం ప్రకారం 1976 సంవత్సరం ఏప్రిల్, అక్టోబరు మాసాల కాలంలో 474 రైలు ప్రమాదాలు జరగగా 1977 సంవత్సరం అదే కాలంలో 515 ప్రమాదాలు జరిగాయి. ఇవిగాక అసలు బయటకుపొక్కని రైలు ప్రమాదాలు చాలా వున్నాయి. వాటి సంగతేమిటన్న కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి పార్వతీకృష్ణన్ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి మంత్రి నీళ్ళునమలవలసివచ్చింది. ఏమైనా రైలు ప్రమాదాలు రోజువారీగా జరిగిపోతున్నాయని అంటే అది అంతే అతిశయోక్తికాకపోవచ్చు పైగా మంత్రివర్యుల సమాధానాలు బహువిచిత్రంగా వుంటున్నాయి రైలు ప్రమాదాల నివారణ చర్యలను శీఘ్రగతిని తీసుకోవాలని అందరూ నెత్తినోరు పెట్టుకొని చెబుతుంటే ప్రమాదాలను కనిష్ఠస్థాయికి తగ్గించడానికి కృషిచేస్తామని చెబుతున్నారు.

రైలు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను సమగ్రంగా పరిశీలించకుండానే. దానికి తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయకుండానే "విద్రోహం"వల్ల కావాలని తమ ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాల్జేయడానికి కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు యీ రైలు ప్రమాదాలను సృష్టించుతున్నారని జనతాపార్టీకి చెందిన మంత్రులు, బాధ్యులు ప్రకటనలు చేస్తూనే వున్నారు ఇది కేవలం తమ అసమర్థ విధానాలను, కార్మిక వ్యతిరేక వైఖరులను సమర్థించుకోవడానికి చేసే విఫల యత్నం తప్ప వేరుకాదు

రైల్వేలకు సంబంధించి ప్రయాణీకుల రవాణా, సరకుల రవాణా 1950-51 సంవత్సరాలతో పోల్చిచూస్తే 1975-76 నాటికి వరుసగా 224, 336 శాతం పెరిగాయి కాని ఈ మేరకు సిబ్బంది సంఖ్య పెంచబడలేదు. ఇతరత్రా సౌకర్యాలు విస్తరించబడలేదు. ఒకవేళ విస్తరించినా నామమాత్రంగానే వున్నాయి

1968 వ సంవత్సరంలో రైల్వే ప్రమాదాలను నివారించడానికి, భద్రతా చర్యలు చేపట్టడానికి నియమించబడిన కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది అలాగే తగ్గోరన్నింగ్ సిబ్బందికి సంబంధించి మియాభాయ్ అవార్డులో సిఫార్సులు చేయబడినాయి. కాని యివన్నీ సమగ్రంగా అమలుపరచబడలేదు. మియాభాయ్ అవార్డును సక్రమంగా అమలుపరచడానికి తగు చర్యలు తీసుకొంటామని యీ నాడు మంత్రి దండావతే చెబుతున్నారు అంటే యిన్నాళ్ళుగా వాటికి ఎంతటి విలువ యివ్వబడిందో అర్థం అవుతుంది అలాగే అదనంగా సిబ్బందిని నియమించడానికి రైల్వే శాఖకు అనుమతిస్తున్నట్లు కూడా మంత్రి ప్రకటించడం ఆలస్యంగానైనా చేసిన మంచిపని అని పేర్కొనవలసి వుంటుంది

రైలు ప్రమాదాల అధ్యయనానికి నియమింపబడనున్న కమిటీ రైలు ప్రమాదాలకు కారణాలను అధ్యయనం చేయడంతోపాటు కొన్ని సిఫార్సులు చేయడంతో పాటు యిదివరకు అందచేయబడిన వివేదికలు సిఫార్సులు ఏ మేరకు అమలుపరచబడినాయో, వాటిని అమలు పరచడని రైల్వే కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నా పట్టించుకోక పోవడానికగల కారణాలేమిటో వాటిని కూడా అధ్యయనం చేయడం సమంజసంగా వుండగలదు "ఇస్తినమ్మా వాయనం పుచ్చుకొంటినమ్మా వాయనం" అన్న చందంగా కమిటీలను నియమించడం వివేదికలు సేకరించడంతో సరిపెట్టుకోక, రైల్వే కార్మికులను విశ్వసించి వారి కష్టసుఖాలను లోతుగా పరిశీలించి వాటిని పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వం కృషి చేయడం అవసరం. ఆర్థిక అవసరాలను అనువుగా రైల్వేలను సాంకేతికంగా అభివృద్ధిపరచడంతోపాటు రైల్వే సౌకర్యాలను విస్తరించేదిశగా కూడా చర్యలు నేటి రక్షణ అవసరం,

అరికిపోయిన యంత్రాలకు ఆకర్షణీయమైన అమ్మకాలు

భారత్‌పై చాటుగ భారంతో ఐ.బి.ఎం అంతులేని ఆర్జన

న్యూఢిల్లీ, డిసెంబరు 20

[illegible]

ఉపన్యాసం జానికాలో విద్యా: చంద్రశేఖర్ తొడ్పాటు

సిర్సిల్లా, డిసెంబరు 20

విద్యాదు యువతి జానికాలో ఉపాధ్యాయిని కోట్లపాటి జానకమ్మ అధ్యక్షతన శ్రీ చంద్రశేఖర్ ఉపన్యసించారు.

సమీ చేస్తున్న పోరాటాలకు పాలకుల అధ్యాయం [illegible] సమస్యలను [illegible] సంబంధించి [illegible] ఆయన వ్యక్తం చేశారు.

[illegible] చేస్తున్న తపస్యాయులు కొన్నిచోట్ల [illegible] సమస్యలపైనపని గ్రామస్థులు వారిని సానుభూతితో పరిశీలించాలన్నారు.

[illegible] మాజీ మంత్రి [illegible] సభలో ప్రసంగిస్తూ. గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే ప్రణాళిక రచనను అధికారులు ఇకనైనా ముందుకు రీజనలైజ్ చేయాలని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

ప్రజల దోపిడీకు పూర్వమే జనతా పార్టీ ప్రభుత్వం నడపని కృతం కాగలదని అంటూ అయితే తన సంక్షేమకార్యక్రమాలను అమలుజరపడానికి ప్రభుత్వానికికొంతవ్యవధి కావాలని, అంతవరకు ప్రజలు సహకరించి వేచి వుండాలని ఆయన కోరారు. కనీసం రెండు సంవత్సరాలయినా వ్యవధి కావాలన్నారు.

సర్వోదయ అభివృద్ధికి సమస్యలుంటాయి అజ మాయిషీకి అధికారవికేంద్రీకరణ అవసరమని చెప్పారు.

ఐరాసలో వాలంటీర్లకు సహాయకుడి నియామకం

ఐరాస, డిసెంబరు 20

ఐరాస ప్రధాన కార్యదర్శి స్థాయికితగ్గట్టు స్థానంలో ఉండే ఉన్నతాధికారిని నియమించాలని జనరల్ అసెంబ్లీ ఆర్థిక కమిటీ నిర్ణయించింది.

నెలరోజుల తరబడి తర్జన భర్జనం తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు. అంతర్జాతీయ అభివృద్ధి సహకార రంగానికి ఈ నూతన అధికారి నాయకత్వం వహిస్తారు.

అనేక తృతీయ ప్రపంచదేశాలు నూతన పదవిని సృష్టించడాన్ని వ్యతిరేకించాయి. దీనివలన ప్రధాన కార్యదర్శి ఆలంకారప్రాయమైన వ్యక్తిగా మిగిలిపోయే ప్రమాదముందని ఐరాసలోనివారే ప్రతిపాదించారు. కొత్త అధికారివల్ల తమ స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని ఐరాస ఏజెన్సీలు ఆందోళన చెందాయి.

కొత్త డైరెక్టర్ జనరల్‌ను ప్రధాన కార్యదర్శి నియమించాలని, ఆయన అవసరాన్ని క్రిందనే డైరెక్టరీ జనరల్ వ్యవహరించాలని చార్టర్ స్పష్టం చేసింది. పాత అధికారి నియామకాన్ని చార్టర్ వ్యతిరేకించింది. ఇరాన నిర్వహణ సజావుగా సాగడానికి హామీ కల్పించింది.

అర్థిక కమిటీ నిర్ణయం మేరకు నూతన నియామకానికై ప్రధాన కార్యదర్శికి అధికారమిచ్చారు. కొత్త డైరెక్టర్ జనరల్‌కు కూడా అయనతోపాటే సమాన వేతనం ఉంటుంది.

ఇజ్రాయిల్ పథకం : అమెరికా ఆమోదం

వాషింగ్టన్, డిసెంబరు 20

వెస్టుబాంకియాపై ఇజ్రాయిల్ ప్రతిపాదనలు అమెరికా అంగీకరించింది.

ఇజ్రాయిల్ ప్రధాని బెగిన్ అమెరికా అధ్యక్షుడు కార్టర్‌ల మధ్య శనివారం రాత్రి ముగిసిన చర్చల్లో ఈ విషయం వెల్లడయింది.

కార్టర్‌తో టెలిఫోన్ సంభాషణ తనకు ప్రోత్సాహం కలిగించిందని నిన్న ఈజిప్టు అధ్యక్షులు సాదత్ అన్నారు. త్వరలో బెగిన్‌ను ఈజిప్టులో కలుసుకోగలనన్నాడు.

న్యూయార్క్‌లో భారత విద్యార్థి దుర్మరణం

సేట్ తెట (న్యూయార్క్), డిసెంబరు 19

న్యూయార్క్ స్టేట్ యూనివర్సిటీలో చదువుకున్న భారత విద్యార్థి ఒకరుమిన్నరాత్రి రోడ్డు దాటుతూ కారు ప్రమాదంలో మరణించారు.

అతనిపేరు శ్రీవెంకటసుబ్రహ్మణియన్. వయస్సు 21 సం॥.

మృతి చెందిన ఇంజనీరుకు శ్రద్ధాంజలి

విజయవాడ, డిసెంబరు 20

మృతి చెందిన డివిజనల్ ఇంజనీరు శ్రీ డి. యస్. నరసింహారావుకు శ్రద్ధాంజలి మంత్రి (శ్రీ ఎం.వి. కృష్ణారావు) పదిలీపట్నంలో శ్రద్ధాంజలి ఘటించి, ఇంజనీరు మృతదేహంపై పుష్పగుచ్ఛం వుంచారు తుపాను సహాయ కార్యక్రమం సందర్భంగా ఆయన మృతి చెందారు.

ఆయన కుటుంబానికి మంత్రి సానుభూతి తెలిపారు.

కృష్ణాజిల్లా అధికారుల, లెజిస్లేచర్‌ల సమావేశం

కృష్ణాజిల్లా అధికారులు, ఎం. ఎల్. ఎ., ఎం. పి. ఎం. ఎల్. సి.ల సమావేశం [illegible] 21 న [illegible] కార్టర్ వ్యాఖ్యాదుంలో జిల్లా చేసినట్లు విద్యాశాఖ మంత్రి శ్రీ మందిరి వెంకట కృష్ణారావు తెలిపారు.

[illegible]

కండక్టర్ కన్నీటి గాథ

పుచిలేపల్లం, డిసెంబరు 20

గత నెల 19వ సంభవించిన భీకర తుపాను, ఉప్పెన భీభత్సంలో భార్యలోపాలు సర్వస్వమూపోగొట్టుకొనినమనూరులో ప్రతికి ఒడుపుపట్టి యిప్పటికి దున్న కండక్టర్ శ్రీ నిట్టా నాగేశ్వరరావు తన హృదయ విదారక విషాద గాథను ఈ క్రింది విధంగా వివరించారు:

"తుపాను, ఉప్పెనలు భయంకరంగా విజృంభించిన రోజు సాయంత్రం 5 గంటలకు. బందరు కోడబొట్టున్న నా యింటిలోకి నీరు రావడం ప్రారంభమైంది. ఎంతోకాలంగా బస్సు కండక్టర్‌గా పనిచేసి గత సంవత్సరం మరణించిన కోటేశ్వర్‌గా మాగాణి భూమిని (ఉప్పుకొట్టాల్లు) కౌలుకు తీసుకుని వ్యవసాయము చేస్తున్నాను.

ఆ రోజు ఉప్పెన ఉధృతికి ఇంటిలోని జనపనార, ఆవు, 5 బస్తాల విత్తనాలు, 10 దేవసంతి బస్తాలు, 6 బస్తాల మినుము, 10 ఎకరాల పనిముట్లు, తినడానికి వుంచుకున్న 4 బస్తాల గింజలు అన్నీ కొట్టుకుపోయాయి.

ఈ సంవత్సరంగా నీటిలో మునిగి తేలుచున్న భార్యను, మనుమరాలిని రెండు చేతులలో పట్టుకొని ప్రవాహంలో కొట్టుకుపడ్డాను ఒక చెట్టును పట్టుకొని కొంతసేపు నీటిలో, గాలిలో ఈదుగుపడాము. ఆ తర్వాత నడిపంలో వున్న శ్రీ రెడ్డికిచెందిన వామి దుప్పుపైన నేను, నా మనుమరాలు మాత్రమే ఉన్నాము. నా భార్య కనబడకపోవడంతో అప్పుడు ఏమి చేయాలో తెల్కుకోలేని పరిస్థితిలో పుండిపోయాను. ఆ పె ఏమయి పోయిందోననే భయం, ఆందోళన ఎక్కువయింది.

తర్వాత రాత్రి 10 గంటలకు బందరు రైల్వే స్టేషన్ ప్రక్కన పోలాం వద్దకు వేసుకొట్టుకు వచ్చాము.

అక్కడికి ఎలా కొట్టుకు వచ్చామో తెలియదు. నా మనుమరాలిని మాత్రం విడిచి పెట్టకుండా అలాగే గట్టిగా పట్టుకున్నాను. ఉప్పెన ఉప్పెన ఉప్పెన ప్రమాదం తగ్గిపోవడంతో చెమర్చిన ప్రతికి బయటపడ్డాను. నా భార్య నాంచారమ్మ ప్రవాహంలో కొట్టుకొని పోయినట్లు తెలిసి భోరున విలపించాను. అంతేగాక రాజు అప్పనరావు భార్య, పాపను, కొడుకు ఉప్పెనలో కొట్టుకుపోయారు. నేను వున్న ఇంటిప్రాంతంలో దాదాపు 70 మంది దాకా కొట్టుకుపోయి పొలంలో చిక్కుకుపోయారు. ఇక నేను అక్కడి పుంతలం కష్టంగా కనిపిస్తుంది. ఆ ప్రాంతానికి వెళ్ళాలంటే భయం కలగుతోంది. ఆ పడుచులో నా మతి భ్రష్టత్వం నుండి పోయింది."

గుడ్లనిండా నీరు దుముకొని ఆయన ఆ విధంగా వివరిస్తుంటే గుండె నీరయిపోయింది. హృదయాన్ని కదిలించే అలాంటి గాథలు యింకా వెన్నో వున్నాయి.

పాలకాయలతిప్పలో పునరావాసం

హైదరాబాదు, డిసెంబరు 20

గతనెల 19వ తేదీ రాత్రి ఉప్పెనకు చిక్కి పట్టుకొని పోయిన కృష్ణాజిల్లా, దివి తాలూకా లోని పాలకాయలతిప్ప, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థులు కృషివల్ల తిరిగి మామూలు పరిస్థితికి చేరుకుంటున్నది.

హంసలదీవిలో ఈ గ్రామాన్ని కలిపే వంతెన తుపానులో తుడిచి పెట్టుకు పోయినందున మిగతా జిల్లాలో దీని సంబంధాలు తెగిపోయాయి. ఈ వంతెనను విద్యార్థులు మరమత్తు చేసి గ్రామంలో ప్రవేశించడంతో అక్కడి గల ఒకే ఒక బడ్డు లోకి అడిస్తూ వారికి స్వాగతం చెప్పింది.

నిరాశస్వప్నంగా మారిన తుపాన్ భీభత్సాలుయింకాచెదిరిపోనందున గ్రామస్థులెవరూ గ్రామంలో తలదాచుకోవడానికి నిరాకరించారు. అయినా విద్యార్థులు అక్కడే మకాం చేసి తిరిగి గ్రామంలో ప్రవేశించాలని ధైర్యం చెప్పారు. గుడిసెలు నిర్మించి, వైద్య సౌకర్యాలు కల్పించి, యితర అవసర వస్తువులు సమకూర్చి గ్రామస్థులు తిరిగి రావడానికి దోహదపడ్డారు.

తుపాను, ఉప్పెనలో తన భర్తతోపాటు సర్వస్వం కోల్పోయి డిసెంబరు 16 న ప్రసవించిన ఒక 20 సంవత్సరాల యువతికి ఈ యూనివర్సిటీలో వైద్య విద్యార్థి వైద్య సహాయం చేశారు.

కృష్ణాజిల్లాకు అదనంగా సిమెంట్ కోటా

విజయవాడ, డిసెంబరు 20

తుపాను బాధితులకు పంపిణీ కొరకు కృష్ణాజిల్లాకు ప్రభుత్వం అదనంగా సిమెంట్ కోటాను విడుదల చేసింది.

ఆ యా తాలూకాల తహశీల్దార్‌ల నుండి అనుమతి పత్రాలు పొంది పనిముట్లద్వారా సిమెంట్‌పొందవచ్చు. విజయవాడ పట్టణ ప్రాంతంలోని వారు ధాన్యం కొనుగోలు అధికారినుండి అనుమతిపొంది సిమెంటు పొందవచ్చు. విజయవాడ తాలూకా గ్రామీణ ప్రాంతంలో తహసిల్దారు నుండి అనుమతి పొంది సిమెంట్ పొందవచ్చు.

మూడులేక అంతకు తక్కువ సిమెంటు బస్తాలు కావలసినవారు గ్రామాధికారి లేక సర్పంచ్ ద్వారా నష్ట సర్టిఫికెట్ తీసికొని దరఖాస్తు పంపాలి. 4నుండి 15బస్తాల సిమెంట్ కావలసినవారు ఆర్. బి. ద్వారా లేక పౌర సరఫరాల సివిల్ ఇన్‌స్పెక్టర్ లేదా ఎన్ పోర్టుమెంట్ ఆర్. బి. ద్వారా నష్ట సర్టిఫికెట్ పొంది అనుమతియిచ్చే అధికారులకు దరఖాస్తులు అందజెయ్యాలి. 16 బస్తాలు లేదా అపైన కావలసినవారు ఇంజనీరునుండి అనుమతి, ప్లానింగ్‌పత్రంపొందాలి. పైన తెలిపిన రెవిన్యూ అధికారులలో ఎవరైనా సిఫారసు చెయ్యాలి.

తెఖులు

రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేయాలి

మహాశయా :

జాన్లమెంయిన జరిగిన ఎన్నికల సందర్భాన చేసిన అనేకమంది రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం చేయడం సమంజసం, న్యాయం అని పలువురు భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్లుగా పరిగణింపబడుతున్న సి. పి. ఐ (యు. యల్.)పార్టీవారు గాని, మరొకరు గాని వ్యక్తిగతంగా వారం మంచివని చెప్పజాలరు. లోగడ వారైనా హింసా పద్ధతులకు పూనుకున్నప్పటికీ, ఇప్పుడు వారిని విడనాడారు. అందులో చాలా మంది కొన్ని బలహీనత ప్రకటనలు బాగా పెలువడ్డాయి. ఇప్పుడు తుపానుబాధితులకు సి. పి. ఐ. (యు. యల్.) వారు సేవ చేస్తున్నారు.

కాబట్టి, నక్సలైట్లంతైగం విడి సేవలను ప్రభుత్వం తొలగించి, రాజకీయ ఖైదీలనందరినీ విడుదలచేస్తే రానున్న శాసనసభ ఎన్నికలలో వారు కూడా పాల్గొన గలుగుతారు.

కాబట్టి, ప్రభుత్వం వెంటనే రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
చలసాని సూర్యప్రకాశరావు,
విజయవాడ.

తుపాను బాధితులను దిక్కులేని దీనులుగా చూడకండి

మహాశయా :

తిరువూరు తుపాను బాధితుల సహాయక కమిటీ ఆధ్వర్యాన ఉప్పెనకు గురైన దివి సీమ చూడుమాం గ్రామాలలో సహాయం అందజేయుటకు వెళ్ళిన దళాలలో నేను ఈ నెల 10 నుండి 13 వరకు వుండి తిరిగి వచ్చాను.

ఈ సందర్భంగానింతసంపదను మా కళ్ళ పడింది. తలగడ దీవిలో హరిజన కాలనీ పేరులో వెదురు గడలతో మోర పాకలు ఏర్పాటు చేశారు. వాటిమీద తాటియాకు కప్పు కూడా లేదు, ఎవరో ఒక రెవిన్యూ అధికారి ఆ కాలనీ ప్రారంభోత్సవం చేసి దాని తో ఆ గడలకే రిబ్బను కట్టి కత్తిరించి వెళ్ళటం జరిగింది.

నిర్వాసిత కుటుంబాలకు సహాయంగా తాటియాకు, వెదురుగడలతో వందల సంఖ్యలో లారీలు రేయింబవళ్ళు అవచిగిడ్డకు చేరుకుంటున్నాయి. ఈ విధంగా వచ్చిన లారీలు పులిగిడ్డ ఆక్విడక్టు దాటి రాత్రంతా క్యూలో పడి వుంటున్నాయి. ప్రభుత్వాధికారులు ఉదయం ఆఫీసులకు వచ్చినాక గాని లారీలను ఏయే గ్రామాలకు పంపాలో నిర్ణయం జరుగుటలేదు. ఈ విధంగా ఈ రోజు సాయంత్రం అవనిగడ్డ చేరిన లారీ మచిలీపట్టణానికి మధ్యాహ్నం వెళ్ళి నిలిచిపోవలసి వస్తున్నది.

ప్రభుత్వ కార్యాలయాలు పిల్లల వారీగా రేయింబవళ్ళు పనిచేయాలి. ఏలూరు ప్రాంతాల నుండి అందుతున్న సహాయాన్ని దళాలకు తప్పకుండా అఖిలపక్ష కమిటీల సహకారంతో సమన్వయంగా అన్ని గ్రామాలకూ సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలి. ఇందుకు అవసరమైన చెక్‌పోస్టును అవనిగడ్డ లిమిట్స్‌లో ఏర్పాటు చేయాలి.

ఇట్లు
వనుపులేటి వెంకయ్య,
తిరువూరు.

తుపాను బాధితులకు సహాయకమిటీ

విజయవాడ, డిసెంబరు 20

తుపాను బాధితుల సహాయక కమిటీ ఆధ్వర్యాన ఉప్పెనకు గురైన దివి సీమ చూడుమాం గ్రామాలలో సహాయం అందజేయుటకు వెళ్ళిన దళాలలో నేను ఈ నెల 10 నుండి 13 వరకు వుండి తిరిగి వచ్చాను.

ఈ సందర్భంగానింతసంపదను మా కళ్ళ పడింది. తలగడ దీవిలో హరిజన కాలనీ పేరులో వెదురు గడలతో మోర పాకలు ఏర్పాటు చేశారు. వాటిమీద తాటియాకు కప్పు కూడా లేదు, ఎవరో ఒక రెవిన్యూ అధికారి ఆ కాలనీ ప్రారంభోత్సవం చేసి దాని తో ఆ గడలకే రిబ్బను కట్టి కత్తిరించి వెళ్ళటం జరిగింది.

నిర్వాసిత కుటుంబాలకు సహాయంగా తాటియాకు, వెదురుగడలతో వందల సంఖ్యలో లారీలు రేయింబవళ్ళు అవచిగిడ్డకు చేరుకుంటున్నాయి. ఈ విధంగా వచ్చిన లారీలు పులిగిడ్డ ఆక్విడక్టు దాటి రాత్రంతా క్యూలో పడి వుంటున్నాయి. ప్రభుత్వాధికారులు ఉదయం ఆఫీసులకు వచ్చినాక గాని లారీలను ఏయే గ్రామాలకు పంపాలో నిర్ణయం జరుగుటలేదు. ఈ విధంగా ఈ రోజు సాయంత్రం అవనిగడ్డ చేరిన లారీ మచిలీపట్టణానికి మధ్యాహ్నం వెళ్ళి నిలిచిపోవలసి వస్తున్నది.

ప్రభుత్వ కార్యాలయాలు పిల్లల వారీగా రేయింబవళ్ళు పనిచేయాలి. ఏలూరు ప్రాంతాల నుండి అందుతున్న సహాయాన్ని దళాలకు తప్పకుండా అఖిలపక్ష కమిటీల సహకారంతో సమన్వయంగా అన్ని గ్రామాలకూ సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలి. ఇందుకు అవసరమైన చెక్‌పోస్టును అవనిగడ్డ లిమిట్స్‌లో ఏర్పాటు చేయాలి.

ఇట్లు
వనుపులేటి వెంకయ్య,
తిరువూరు.

25 ఏళ్ళ క్రితం నేడు

విశాలాంధ్ర

అదివారం, డిసెంబరు 21-1952

ప్రధానమంత్రి ప్రకటనకు ఆంధ్ర నాయకుల స్వాగతం

న్యూఢిల్లీ, డిసెంబరు 19

ఆంధ్రరాష్ట్రానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినదనీ, అందరూ ఆనందపడుచుండా సర్వత్ర శుభంగను రీతి కొంటున్న దని శ్రీ నేహ్రూ పార్లమెంటులో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన యిక్కడ అన్ని వర్గాల్లో సంతృప్తిని కలుగచేసింది.

కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి ప్రధాని నెహ్రూ ప్రకటన చేస్తూ, ఆర్థిక తనిఖీ సమస్యలు పరిష్కరించుకోవడానికి నియమించి సంతోషం తన సంతోషం చేయడమైనది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సీతం సంజీవయ్యగారు నెహ్రూ ప్రకటనపై వ్యాఖ్యానించుచూ పార్లమెంటు సమక్షంలో ఆంధ్రులు హామీ రేటుంగా చేయబడినందుకు సంతోషిస్తున్నట్లుగా ఎడ్డాలు మనకు లభ్యమైనట్లు పేర్కొన్నారు.

ప్రధాని ప్రకటనను ఇటీవల రోజుల్లో జరిగిన పరిణామాలు వివరించి, అందరూ అంతమొంది ఆంధ్రరాష్ట్రం అవతరణ రావడమే ఆనందంతో ఆంధ్ర ప్రజలంతా ఆమోదించాలని ఆ కార్యక్రమం విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తుపానుబాధితుల సహాయనిధి

20 తేదీ ప్రకటించింది
రు. 77,707-06

పీపుల్స్ రిలీఫ్ సెంటరు, పాట్నా రు. 10,000/-

శ్రీ పుట్లగుంట విశ్వేశ్వరరావు కంట్రాక్టర్, వాల్వంచ - ఖమ్మం జిల్లా	1000.00
శ్రీ డి. వెంకటనరయ్య, తిరుపతి	5.00
" తుంగేంద్రరెడ్డి "	5.00
" లక్ష్మీనారాయణ "	10-00
" కె. నారాయణ "	10.00
" కంభంపాటి సత్యనారాయణ, హైదరాబాదు	200.00
" గాడిపర్తి వెంకయ్య, సన్ ఆఫ్ రామయ్య జూలకల్లు, గుంటూరు జిల్లా	116-00
సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘాల ద్వారా	120.00
గుంటూరుజిల్లా మహిళా సమాఖ్య ద్వారా	
శ్రీమతి కోలా కళ్యాణి	15.00
" గుర్రం అనసూయమ్మ	20.00
" దానం దమయంతి, చిలకమ్మ (10 రూపాయల చొప్పున)	20.00
" ఉయ్యూరు రాజేశ్వరి, అరికట్ల సుబ్బమ్మ,	
" కమలమ్మ (టీచర్) [5 రూ॥ చొప్పున]	15-00
తేనాలి పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యం. యల్. యన్. రావు ద్వారా	
శ్రీ డి. నారాయణరావు, హెచ్.ఎన్ ఇన్‌స్టిట్యూట్	50-00
" షేక్ భాషాసాహెబ్	25 00
" చుండూరు నాగేంద్రరావు, [శ్రీ బాలాజీ జనరల్ స్టోర్స్]	21.00
" షేక్ రహంతుల్లా	20-00
" షేక్ హుస్సేన్‌సాహెబ్	20-00
" అక్కిరి సుబ్రహ్మణ్యం బ్రదర్స్	15-00
" షేక్ నన్నేసాహెబ్	10-00
5 రూ॥లు ఇచ్చినవారు	
శ్రీయుతులు ఆర్. జయరాములు, ఆర్. రాములు, పి. కామేశ్వరరావు, ఎ. శుక్రాచార్యులు, డి. హనుమయ్య, కె. పుంటయ్య	30.00
చిర్లర వసూళ్ళు	21.00
శ్రీ మొకర అప్పారావు, తాలూకా సమితి సెక్రటరీ, విజయనగరం	20-00

మొత్తం 89,475-06

బియ్యం : 18-12-77వ తేదీకి మొత్తం 7,646 కిలోలు
బట్టలు : 18-12-77వ తేదీకి మొత్తం 31,611

మీ విరాళాన్ని వెంటనే పంపించండి !

అభివందనాలతో
కన్వీనర్

హెబియస్ కార్పస్ ఫలితంగా 207మంది యువజనుల విడుదల

పాట్నా డిసెంబరు 20

పాట్నా హైకోర్టు 207 మంది విద్యార్థులు, యువజనుల హెబియస్ కార్పస్ పిటిషన్లను అనుమతించి, వారిని వెంటనే విడుదల చెయ్యవలసిందిగా ఉత్తరువు చేసింది.

దళిత పేదలపై, హరిజనులపై అత్యాచారాలు, నిరుద్యోగానికి వ్యతిరేకంగాను, ఓటింగ్ అర్హత వయోపరిమితి తగ్గించవలసిందిగా కోరుతూ 1977 అక్టోబరు 29న ఎ. ఐ. యస్. ఎఫ్: ఎ. ఐ. వై. యస్. లకు చెందిన 500 మంది విద్యార్థులు, యువకులు, యువజన, విద్యార్థి నాయకులు సెక్రటేరియట్ ఎదుట సత్యాగ్రహం జరపగా అరెస్టు చేసిన విషయాన్ని యీ సందర్భంగా పాఠకులకు గుర్తు చేయవలసి వుంది. పాట్నా హైకోర్టు నవంబరు 24 న శ్రీమతి సుశీలా సాహ్యారోసహా ముగ్గురు విద్యార్థి నాయకులు హెబియస్ కార్పస్ పిటిషన్లను అనుమతించి, వారిని విడుదల చేసింది. బంకీపూర్, పుల్‌వారి షరీఫ్, దాల్మియాపూర్‌లలో యిదే కారణంపై అరెస్టు చేసి డిటెయిన్ చేసిన 200 మంది విద్యార్థుల హెబియస్ కార్పస్ పిటిషన్లు యింకా హైకోర్టులో పెండింగులో వున్నాయి, వీటిపై త్వరలో విచారణ జరుగుతుంది.

త్రిశంకుస్వర్గం, ఆలోచించకుండా డైరెక్టుగా ఏ చీఫ్ మినిస్టర్ కో, లేదా ఎం. పి. కి, ఎం. ఎల్. ఎ. కి లేదా ఎం. ఎల్. సి. కి ఇవ్వకుండా హైకోర్టు ఆర్డరు వెలువడిన తరువాత ఆ ఆర్డరు ప్రకారం ఆ పిటిషనర్లు ఆ విధంగా ఆ విధంగా ఆ విధంగా

ఉప్పెన ప్రాంతాల్లో రైతులకు విరివిగా సబ్సిడీలు, వడ్డీలేని దీర్ఘకాల అప్పులు ఇవ్వాలి: శ్రీ వై.వి. కృష్ణారావు డిమాండ్

నాగాయలంక సమావేశంలో

(విశాలాంధ్ర విలేకరి)

అవనిగడ్డ, డిసెంబరు 20

ఉప్పెనకు గురైన గ్రామాలలో జరుగుతున్న పునరావాస కార్యక్రమాలను ప్రజల ఇబ్బందులను తెలుసుకోవానికి దివి నీసీమలో పర్యటిస్తున్న కానసభ్యులు, రాష్ట్ర రైతు నాయకులు అయిన శ్రీ వై. వి. కృష్ణారావు, నిన్న సాయంత్రం 5 గంటలకు నాగాయలంక వచ్చిన సందర్భంలో రైతులు సమావేశమై తమ బాధలను వివరించారు.

వరిచేలు జానా కలిగిన ఈ గ్రామంలో నూటికి 50 మంది కి పైగా రైతులున్నారు. ఓ విషమేమంటే నాగాయలంక రెవెన్యూగ్రామంలో సాగుభూమి 190 ఎకరాలు మాత్రమే. అయితే తలగడదీవి పశ్చిమవర, గిణమేశ్వరం వగయిరా 10 గ్రామాలలో ఈ గ్రామ రైతులకు చెందిన భూములున్నాయి. ఈ గ్రామాలన్నీ ఉప్పెనకు గురి అయ్యాయి. వరి పైరు కోసి, కుప్పలు వేసినది, పనమీదవున్నది కొట్టుకుపోవటంలో రైతాంగానికి ఎంతో నష్టం జరిగింది. అలాగే ఈ గ్రామస్థులకు కృష్ణానది దీవులలోనూ, కరకట్టకు అనుకొని వున్న భూములన్నీ ఉప్పునీటిలో మునిగాయి. జనుము, కంది, పప్పుదాన్న, కొత్తిమీర వగైరా పైరులన్నీ నష్టమయ్యాయి.

సముద్రపు నీటివల్ల చవుడు వేసిన భూములలో చవుడు విరుగుటకు సత్వర చర్యలు తీసుకోకపోతే ఈ భూములు తిరిగి సేద్యయోగ్యం కావు. సన్నకారు, మధ్యతరగతి రైతులకు ఇంట్లో గింజలు లేవు. చేతికి వచ్చిన నంట ధ్వంసమైపోయింది.

ఉప్పునీటికి గురి అయిన భూములకు ప్రభుత్వం యకరానికి 500 రూపాయలు చొప్పున సబ్సిడీ యివ్వాలని, ఎకరానికి నష్టమయ్యే చేయాలని, భూములలో చవుడును తొలగించడానికి అవసరమయిన రసాయనిక పదార్థాలు, ఎరువులు ఉచితంగా సప్లయి చేయాలని రైతులు కోరారు. గ్రామంలో జరగదని బోర్డు అధికారులు చెప్పటంవలన ఇప్పటి పోయినప్పటికి అందరికీ ప్రభుత్వ సబ్సిడీ అందాలేదని. తమకు రావలసిన గుర్తింపుకార్డులిచ్చి రేషన్ ఉచితంగా సప్లయి చేయాలని డాక్టరులు కోరారు.

ఈ సమస్యలపైనే 18 వ రోజున 300 మంది మహిళలు 5 మైళ్ళు నడిచి అవనిగడ్డ తాలూకా ఆఫీసులో 3 గంటలు ధర్నా చేసిన విషయం, పునరావాస మంత్రి తమ సీన వైఖరిని గురించి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రజలకు తెలియజేశారు.

రైతుల సమస్యలపై శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు పరిస్థితి తీవ్రతకు తగినట్లుగాలేవని, ఉప్పెనకు గురిఅయిన భూములకు యాభై 500/- సబ్సిడీగా యివ్వాలని, యాభై 1000/- మాత్రమే ఇస్తామనటం సమంజసమైనదికాదని, ప్రభుత్వం ఏమీ చేయదని తెలియాలని. రైతుల కోర్కెలను గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తామని రైతాంగ సమస్యలు రైతులకు నిజంగా తమ హక్కులైనవి పోరాడి సాధించుకోవలసి వుంటుందని తెలియజేశారు.

దివి తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పోనేపాకి వస్తు మాట్లాడుతూ రైతాంగ కోర్కెలు సాధనకై కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుందని హామీ యిచ్చారు.

పొగాకునాట్లు వేసిన రైతుల పొలాల గుర్తింపుకై విజ్ఞప్తి

గుంటూరుజిల్లా రైతు సంఘ కార్యదర్శి ప్రకటన

మంగళగిరి, డిసెంబరు 20

గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలోని పర్చేసీయా పొగాకు రైతులు ఇబ్బందులను సానుభూతితో పరిశీలించి పొగాకు నాట్లువేసిన రైతులందరి పొలాలను గుర్తించ వలసిందిగా గుంటూరుజిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ సుబ్బారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆయన తన ప్రకటనలో యింకా యిలా తెలిపారు :

పొగాకు నాట్లు వేయటానికి ముందు రైతులు పొగాకుబోర్డు అనుమతి పొందలేదనే కారణంలో అనుమతి పొందని రైతుల పొలాల్లో పొగాకు వేసినట్లుగా గుర్తించటం చేయాలని రైతులు కోరారు. గ్రామంలో జరగదని బోర్డు అధికారులు చెప్పటంవలన రైతులలో అందోళన బయలుదేరింది. పొగాకు బోర్డు గుర్తించని యెడల రైతులు తాము వేసిన పొగాకు నాట్లు పీకి వేయవలసిన దుస్థితి ఏర్పడుతుంది. కారణం పొగాకుబోర్డు గుర్తించిన పొలాల్లోనే పొగాకు మాత్రమే కంపెనీలవారు కొంటారు. ఇతరత్రా రాసుటానికి అవకాశం వుండదు.

ప్రతి సంవత్సరం రైతులు తాము పొగాకు నాట్లు వేసిన తర్వాతనే తాము ఎంత విస్తీర్ణంలో పొగాకు వేసింది పొగాకుబోర్డుకు తెలియజెయ్యడం ఆనవాయితీ. దాని ప్రకారమే రైతులు ఈ సంవత్సరం కూడ నాట్లు వేసిన తరువాత బోర్డుకు తెలియచేశారు. ఇప్పుడు బోర్డు అధికారులు నిరాకరించితే రైతుల పరిస్థితి దయనీయంగా వుంటుంది. అసలే తమను తుడిచిపెట్టుకుపోగా మిగిలిన పైర్లిలో కొంత జీవనం వుంటుందని ఆశించిన రైతాంగము పొగాకు బోర్డు చర్యవల్ల కృంగిపోతున్నారు.

ధాన్యం నిల్వగిడ్డంగికి ఇ.ఇ.సి. రుణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

కేంద్ర గిడ్డంగుల సంస్థ అమలులోనున్న బోదు లహోరధాన్యాలు, ఎండుదలను నిల్వచేసే ప్రాజెక్టుకు యూరప్ కామన్ మార్కెట్ 72 లక్షల డాలర్ల రుణాన్ని యిస్తుంది.

తమేరకు బ్రస్సెల్సులో ఇటీవల ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

శీతానగరం షుగర్‌ఫ్యాక్టరీ ప్రారంభానికి చర్చలు

ముఖ్యమంత్రికి కమ్యూనిస్టు, రైతునంఘ నాయకుల విజ్ఞప్తి

హైద్రాబాద్, డిసెంబర్ 20

ఏలూరుజిల్లా శీతానగరం వద్దగల పాడుబడ్డ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయవలసిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు శాసనసభ కమ్యూనిస్టుపక్షనాయకులు శ్రీ చేబ్రోలు శ్రీకృష్ణ, శాసనసభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి, నిజామాబాదుజిల్లా రైతునంఘ నాయకులు శ్రీ కోడుగంటి గోవిందరావులు నిన్న విజ్ఞప్తి చేశారు.

ఫ్యాక్టరీని ప్రారంభించనందున కార్మికులు, రైతు ఉత్పత్తిదారులు అనేక యిబ్బందులకు గురవుతున్నారని వారు తెలియచేశారు. కార్మికులు, రైతాంగం అందోళన పడకుండా ఒక్క బాయిలర్ ఫ్యాక్టరీని మాత్రమే తెరవటం జరిగిందని, శీతానగరం ఫ్యాక్టరీని యింకా తెరవలేదని వారు పేర్కొన్నారు.

జనవరి నెలలో శీతానగరం ఫ్యాక్టరీని నడిపించుట పరిశ్రమల శాఖాధికారులతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని శ్రీ వెంగళరావు హామీ యిచ్చారు.

మిగులు ఖాళీస్థలాలలో ఇళ్ళు నిర్మాణానికి అనుమతి పరతులు

న్యూఢిల్లీ, డిసెంబరు 20

బలహీన వర్గాలకు ఇప్పటికిట్టించేందుకు గాను మిగులు ఖాళీస్థలాన్ని ఒక వ్యక్తికి తన అధీనంలోనే వుంచుకునేందుకు అనుమతించే పరతులను కేంద్రప్రభుత్వం నిన్న ప్రకటించింది.

ఖాళీస్థలాన్ని ఆ వ్యక్తి అధీనంలోనే వుంచేందుకు అడ్డులైన అధికారి అనుమతించవచ్చును.

ఈ ఖాళీస్థలాలలో బలహీనవర్గాలకు ఇండ్ల నిర్మాణం ఆ ప్రాంత బ్యూహర్ పథకానికి లేక బ్యూహర్ పథకం లేనట్లయితే రాష్ట్ర ప్రభుత్వం జరిపిన అదేశాలకు అనుగుణంగా వుండాలి.

ఈ పథకం క్రింద నిర్మించే ఇళ్ళలో కనీసం సగభాగం నిర్మాణ స్థలం 40 చదరపు మీటర్లకు తక్కువగా వుండాలి.

ఈ ఇండ్ల నిర్మాణాన్ని బడు సంపన్నవారి లోపునే చేయాలి. ఈ ఇళ్ళను బలహీన వర్గాల నగదు చెల్లింపుపై లేక వాయిదా పద్ధతిపై అమ్మివేయవచ్చును. లేనట్లయితే అద్దెకు యివ్వవచ్చును.

ఇందుకు అవసరమైన డిక్లరేషన్‌లను అందచేసే గడువును పథకాలు తయారుచేసేందుకుగాను ఒక సంవత్సరంపాటు పొడిగించారు. 1976 ఫిబ్రవరి నుండి పట్టణ ఖాళీస్థలాల నరమితి చట్టం అమలులో వున్న రాష్ట్రాలలో 1978 డిసెంబర్ 31 నాటికి డిక్లరేషన్‌లు అందచేయాలి. పట్టణాన్ని తర్వాత అమోదించిన రాష్ట్రాలలో చట్టం అమలు ప్రారంభమయిన నాటినుండి 1049 రోజులలో డిక్లరేషన్‌లు సమర్పించాలి.

స్థలాన్ని వినియోగించేందుకు అనుమతించిన లేదేనుండి ఇళ్ళ నిర్మాణం పూర్తిలయ్యే లేదేరకుగల చర్యకాలంలో బదిలీలను అనుమతించటం జరగదు. అయితే నిర్మాణం కొరకు రుణాలు సంపాదించేందుకుగాను బ్యాంకులకు తాకట్టుకును అభ్యంతరకరం వుండదు.

గ్రామాలలో రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

కేంద్రమంత్రి వెల్లడి

కలకత్తా, డిసెంబర్ 19

వ్యవసాయ ఆర్థికవ్యవస్థ సత్వర అభివృద్ధికి గ్రామీణజీవనం అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధికి ఎక్కువగా నిధులు కేటాయించవలసిందిగా నిన్న యిక్కడ ప్రారంభమైన 38 వ భారతరోడ్డు కాంగ్రెస్ వార్షిక సభ విజ్ఞప్తి చేసింది.

కేంద్ర నౌకా, రవాణాశాఖ స్టేట్ మంత్రి శ్రీ చందూలాల్ ప్రారంభిస్తూ, అన్ని గ్రామాలను, మార్కెటింగ్ కేంద్రాలను ముఖ్య రోడ్లతో కలుపుతూ, ఉత్తమ తరగతి రోడ్ల సముదాయాన్ని నిర్మించవలసిన అవసరత కలదని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలు, రాకపోకల సౌకర్యాలు లేని యితర ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి అధికతర ప్రాధాన్యత కలదనీ, గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధికతర ప్రాధాన్యత యిస్తోందని ఆయన చెప్పారు.

తుపానుబాధితులకు సహాయం నిరాకరించే మజ్దూర్ యూనియన్ తప్పుడు ప్రచారం

ఆర్.టి.సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకుని ఖండన

గుంటూరు, డిసెంబరు 20

తుపాను బాధితులకు ఆర్.టి.సి ఉద్యోగులనుండి వితరణాలు సేకరించే కార్యక్రమానికి అడ్డు తగులుతున్న మజ్దూర్ యూనియన్ చర్యను గుంటూరు రీజియన్ ఆర్.టి.సి ఎంప్లాయీస్ యూనియన్ ప్రాంత కార్యదర్శి శ్రీ కె. దేవయ్య ఒక ప్రకటనలో ఖండించారు.

తుపాన్ బాధితులకు సహాయాన్ని అందించే కార్యక్రమానికి అడ్డుతగులుతూ ఉద్యోగులను తప్పుదోవ పట్టించే మజ్దూర్ యూనియన్ ప్రజావ్యతిరేక వైఖరిని శ్రీ దేవయ్య విమర్శించారు.

శ్రీ దేవయ్య ఒక ప్రకటనను జారీచేస్తూ ఇలా తెలియజేశారు.

సహాయనిధికి ఒకరోజు వేతనాన్ని, నగదుగా మార్చుకునేందుకు ఒకరోజు తెలుపును యివ్వవలసిందిగా కార్మికులను ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ కోరింది.

